# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 14,ప్రభాతవార్త:** పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరే ంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరే ంద్రకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహానిధికి నిధులను పెద్ద ఎత్తున కేటాయించి సహాయం చేస్తున్నారన్నారు. వైద్యానికి ఎలాంటి భరోసా లేనివారికి ముఖ్యమంత్రి సహాయనిధి మాత్రం భరోసాగా నిలుస్తుందన్నారు. పలువురు లబ్దిదారులు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేస్తున్న కృషిని కొనియాడారు. స్థానిక నాయకుడు నరే ంద్రకుమార్ కావడం వల్ల ఈ ప్రాంతవాసుల బాధలు ఆయనకు మాత్రమే తెలుస్తాయన్నారు. అందుకే ఎవరు ఏ అవసరంతో ఆయన దగ్గరకు వెళ్ళినా తన సొంత పనిలాగే చేసి పెడుతుంటారన్నారు. ప్రజలకు సేవ చేసే నాయకుడు కావడం వల్లే నరేంద్రకుమార్‌ను సుమారు మూడు దశాబ్దాలపైబడి ఈ ప్రాంత ప్రజలు అండగా నిలిచారని చెప్పారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన తన్నీరు శివ కోటేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.35,600లు, పట్టణంలోని 31వ వార్డుకు చెందిన వెల్లంపల్లి సౌమ్యకు రూ.59,506, పట్టణంలోని 26వ వార్డుకు చెందిన మండవ శ్రీకన్యకు రూ.45వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ తెలుగుయువత నాయకుడు తోట ప్రసాద్, శెట్టి లింగేశ్వరరావు, దాసరి విజయ్‌కుమార్ తదితరులున్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం నేడు ప్రజాదర్బార్: ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ ఏర్పాటు చేస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఈ నెల 15వ తేదీన వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు వారి సమస్యలను వినతిపత్రంపై రాసి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సమస్యకు సంబంధించిన అర్జీతోపాటు ఆధార్ జిరాక్స్, ఫోన్ నంబరు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.



# హోలీ వేడుకల్లో పాల్గొన్న చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

**వినుకొండ, మార్చి14,ప్రభాతవార్త:** స్థానిక వెల్లటూరు రోడ్డు నందు గల సేవాలాల్ సంత్ మహారాజ్ గుడి వద్ద హోలీ పండగ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు



ముఖ్య అతిథులుగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ తెదేపా హయాంలోనే సుగాలీలు అభివృద్ధి చెందారన్నారు. తండాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు వేయడం జరిగిందన్నారు. అర్హులైన ఎస్టీ,ఎస్సీ,బీసీలకు పక్కా గృహాలు నిర్మించడం జరిగిందన్నారు. భూమిలేని పేదలకు భూములు ఇచ్చి పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వైకాపా హయాంలో తండా గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. తాగునీరు లేక సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో తిరిగి తండాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. తండావాసుల సమస్యలు పరిష్కరించేందుకు నిధులు కేటాయించి సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. హోలీ పండగ ప్రతి ఒక్కరికి ఆనందం మిగల్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాగేశ్వరరావు, పి.వి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవం అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

**పెదకూరపాడు, మార్చి 14 ప్రభాతవార్త :** ఈ నెల 16వతేదీన భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ



శత వార్షికోత్సవం అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను జయప్రదం చేయాలని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్‌చంద్రజ్యోతి శ్రీ శుక్రవారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు సిపిఐ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను పురస్కరించుకొని మాజీ శాసనసభ్యులు దర్శి లక్ష్మయ్య, అంబటి హనుమంతరావు, దర్శి పానకాలరావు, చిన్నప్ప మాస్టారు, స్మాల్ క స్థూపాలు జండా ప్రతిష్ఠలు రైల్వేస్టేషన్‌రోడ్డు వాటార్ ట్యాంక్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు సంఘం నాయకులు ముసులూరి రమేష్, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతీ వరప్రసాద్,సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్.హుస్సేన్, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి దళంతో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నియోజకవర్గం సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కెఎన్‌ఆర్.విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ క్లాసుల నిర్వహణ

**రాజుపాలెం, మార్చి 14 ప్రభాతవార్త :** పిడుగురాళ్ళ పట్టణంలోని కె.ఎన్.ఆర్.విద్యాసంస్థలు రాజుపాలెం మండలం కొండమోడు పిఎస్అండ్ డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ కోనేటి నరసింహారావు బాడిశ మస్తాన్‌రావు ఆధ్వర్యంలో పల్నాడు ప్రాంతంలో గడిచిన 25 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఇంజనీర్లు, డాక్టర్లుగా, ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దారు. సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో ఉచితంగా ఎంసెట్ శిక్షణ తరగతులు నిర్వహించుటకు సంకల్పించామన్నారు. పల్నాడు ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. క్లాసులు 24 వతేదీ నుండి ప్రారంభమవుతాయన్నారు. వివరాలకు : 9866249110, 9030562102, 7013565010ను సంప్రదించాలన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన తెదేపా నాయకులు

**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** అచార్య నాగార్జున యూనివర్శిటి విశ్రాంత పరీక్షల నిర్వహణ అధికారి భవనం ఆంజనేయరెడ్డి శుక్రవారం కనుమూసారు. సమాచారం తెలుసుకుని



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య వారి పార్థీవ దేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు విదేశీపర్యటనలో ఉన్నారని వారి తరుపున ఆంజనేయ రెడ్డి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. నరసరావుపేటనియోజకవర్గనికి చెందిన విద్యావేత్త వారన్నారు. యూనివర్శిటిలో పల్నాడు ప్రాంతంలోని విద్యా సంస్థలకు తన వంతు సహాయం అందించారని గుర్తు చేసారు. చదువు పట్ల ఎంతో గౌరవం ఉన్న పెద్దలు మృతి అందరికి బాధకరమని టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి కె నాగేశ్వరరావు, పలువురు రాజకీయ, విద్యా ప్రముఖులు పాల్గొని ఆంజినేయరెడ్డికి నివాళి అర్పించారు.

# వాగ్దేవి డిగ్రీ కళాశాలలో 16న మెగా జాబ్ మేళా

**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** స్దానిక వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 16న మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాలసెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్‌లు శుక్రవారం తెలిపారు. కళాశాలలో వారు మాట్లాడుతూ తమ కళాశాల హెచ్‌ఆర్ అండ్ కో సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసామన్నారు. జాబ్ మేళాలో ఇంటర్,డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎంబిఏ, ఎంసిఏ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. 2021 నుండి 2025 వరకు డిగ్రీ పట్టా అందుకున్న వారు పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మేళాలో పాల్గొంటున్న ప్రముఖ సంస్ధలలో టెక్ మహీంద్రా, కాగ్నిజెంట్, సదర్లాండ్, ముతూట్ ఫైనాన్స్, టాటా, హెటిరో, మెడ్‌ప్లస్, ఎల్ అండ్‌టి తదితర 20కంపెనీలు ఉన్నయన్నారు. ఆ సంస్ధలలో 3000వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 16వ తేదీ ఉదయం 9గంటలకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్‌లు సూచించారు.



# అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం,మార్చి14,ప్రభాతవార్త:** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం దండుబాటలోని మజీద్ సమీపంలో 16 మంది నిరుపేద మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పాల్గొని మహిళలకి చీరెలు అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి ( కెప్టెన్ ఆర్మీ రిటైర్డు ) ,షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాష ,షేక్ జిలాని ,షేక్ జానీ బాష ,షేక్ గపూర్ ,షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు



# సత్యసాయిబాబా మందిరంలో ఘనంగా పౌర్ణమి పూజలు

**కర్లపాలెం,మార్చి14,ప్రభాతవార్త:** కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిమి శివన్నారాయణ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, భజనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 600 మందికి దాతల సహకారంతో నారాయణ సేవలో భాగంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కిషోర్, గ్రామీణ సేవల జిల్లా కో ఆర్డినేటర్ తుమ్మల శ్రీనివాసరావు, విఠల్ రెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, నిరంజన్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయూ ప్రాంతాలు

**చిలకలూరిపేట,మార్చి14, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు కారణంగా శనివారం పలుప్రాంతాలలో ఉదయం 9గంటల నుండిమధ్యాహ్నాం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ డిఈఆర్.అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. చిలకలూరిపేట టౌన్ 2పరిధిలోని సాంబశివనగర్, సింగ్‌నగర్,పండరీపురం, సుగాలీకాలనీ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు.

# వైకాపా నేతల అకృత్యాలను చర్చావేదికలో బయటపెడతాం

-శాసనసభ్యుడు యరపతినేని

**పిడుగురాళ్ల, మార్చి 14 ప్రభాతవార్త:** వైసీపీ నేతల అకృత్యాలను చర్చావేదికలో బయటపెడతామని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ల పాలనలో పిన్నెల్లి గ్రామంలో, పల్నాడు ప్రాంతంలో అనేక దుర్మార్గాలు, హత్యలు, ఆస్థులు ధ్వంసం, మహిళలపై అఘాయిత్యాలు చేసిన కొందరు పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి వద్దకెళ్లి మమ్మల్ని గ్రామాల నుంచి పంపించేశారు.. కూటమినేతలు తమను ఇబ్బంది పెడుతున్నారనడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. 2014-2019 మధ్య కాలంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క వైసీపీ కార్యకర్త కూడా గురజాల నియోజకవర్గంలో చనిపోలేదన్నారు. అలాగే 2019-2024 మధ్య వైసీపీ అధికారంలో 11 మంది టీడీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారన్నారు. అలాగే 8 మంది చిన్నారులు అక్రమ మైనింగ్ గుంతల్లో పడి చనిపోయారన్నారు. అలాగే పిన్నెల్లి గ్రామంలో మనుషులను చంపారన్నారు. 40 మంది కాళ్లు చేతులు విరగొట్టారన్నారు. మహిళలపై అత్యాచార్యాలు చేశారన్నారు. భూములు ఆక్రమించుకున్నారన్నారు. ఆక్రమించిన భూములను బ్యాంకుల్లో పెట్టుకొని రుణాలు తెచ్చుకున్నారన్నారు. తెలంగాణ మద్యం అమ్మారన్నారు. ఎన్నికలప్పుడు పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో నాటుబాంబులు తయారు చేశారన్నారు. నియోజకవర్గంలో వేల ఎకరాల భూమిని ఆక్రమించుకొని బ్యాంకుల్లో పెట్టుకొని రుణాలు తెచ్చుకొని ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. అక్రమ మైనింగ్ చేశారన్నారు అలాగే నదీ గర్భాన్ని కూడా వదలకుండా అక్రమ మైనింగ్ చేశారన్నారు. ఈ విధంగా దేన్నీ వదలకుండా సర్వస్వం దోచుకున్న వైసీపీ నాయకులు ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ముస్లింలపై దాడులు, అలాగే తుమ్మలచెరువు సైదాపై దాడులు, పెదగార్లపాడు, గుత్తికొండ, పిడుగురాళ్ల మైనార్టీ బాలికలపై అఘాయిత్యాలు, పిడుగురాళ్లలో బీసీ డాక్టర్‌పై అఘాయిత్యాలు చేశారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని పిన్నెల్లి ఎప్పుడు వచ్చినా తాము ఆహ్వానిస్తామన్నారు. మీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేసిన నిర్వాకం, అక్రమాలు, అఘాయిత్యాలు ఆ చర్చావేదికలో బయటపెడతాం అన్నారు. వైసీపీ హయాంలో జరిగిన దుర్మార్గాలను చర్చావేదికలో బయటపెడతామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఛలో ఆత్మకూరు సమయంలో చంద్రబాబు ఇంటి బయట తాళ్లు కట్టారని, తాము కట్టమని, తీసుకువెళ్తామని అన్నారు. మీ ఐదేళ్లలో చేసిన దుర్మార్గాలన్నీ కూడా బయటపెడతామని, దానికి నువ్వు సమాధానం చెప్పి మరలా అక్కడ నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 24 గంటల్లోనే వీడియో కూడా రిలీజ్ చేశామన్నారు. వాళ్లు చేసిన దుర్మార్గాలు మనం చేయొద్దు.. వాళ్ల దుర్మార్గాలకు, అక్రమాలకు మనం అభివృద్ధితోనే సమాధానం చెబుదాం అని చెప్పామన్నారు.



తల్లిని, చెల్లిని బజారున పెట్టిన, ఆస్థిలో వాటా లేకుండా కోర్టుకెక్కిన పులివెందుల ఎమ్మెల్యే మహిళల గురించి మాట్లాడడం, సమాజం గురించి మాట్లాడడం, రాజకీయాల గురించి మాట్లాడడం, ప్రజలు పూర్తిగా అసహ్యించుకునే పరిస్థితిలోకి వైసీపీ నేతలు వచ్చారన్నారు. వారికి 151 సీట్ల నుంచి 11 సీట్లకు వచ్చినా బలుపు తగ్గలేదన్నారు. అహంకారం తగ్గలేదన్నారు. పూర్తిగా తగ్గిస్తామన్నారు. త్వరలో విచారణలో పిన్నెల్లిలోని అఘాయిత్యాలు, బాంబులు ఎవరు పెట్టారు? ఎవరు మెటీరియల్ తీసుకొచ్చారు? అలాగే తంగెడలో పోలింగ్ రోజు ఎవరు పోలింగ్ బూత్‌లు మీద బాంబులు వేశారు? ఇవన్నీ కూడా తేలుస్తామన్నారు. ఏ అక్రమాలు చేసి జగన్‌మోహన్‌రెడ్డి వద్దకు వెళ్లారో వాళ్లే ఆ పిన్నెల్లి గ్రామంలో విధ్వంసం చేసిందని, అందుకే పులివెందుల ఎమ్మెల్యే ఎప్పుడు వచ్చినా పిన్నెల్లి గాని, పల్నాడు గాని వచ్చినా మీ ఐదేళ్లలో మీరు చేసిన దురాగతాలను మేము చర్చకు పెడతామని, మీరు సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.

# విద్యను అభ్యసించటం ద్వారా పేదరికాన్ని జయించవచ్చు

**నాదెండ్ల, మార్చి14, ప్రభాతవార్త:** విద్య అనే గొప్ప విలువైన సంపద ద్వారా పేదరికాన్ని జయించవచ్చని కెరీర్ గైడెన్స్ మోటివేటర్ సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాటాడారు. ఆయన మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక రాజకీయ సమాజాలలో విద్య వలన వ్యక్తిగత గౌరవం గుర్తింపు పొందవచ్చని,నాణ్యమైన విద్య ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,నైపుణ్యాలు కూడిన మానవ వనరులు దేశానికి విలువైన సంపద అని అన్నారు. ఈసందర్భంగా 50మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు నిర్మల, శ్రీనివాసరావు,దుర్గ పాల్గొన్నారు.



# అన్నపూర్ణేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, మార్చి 14 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో నెలకొన్న శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి పుట్టినరోజు పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు, గురుస్వామి సింగం గణపతి ఆధ్వర్యంలో స్వామివారికి 18 రకాల ద్రవ్యాలతో పంచామృతాలతో నిర్వహించిన అభిషేకాలను తిలకించారు. విశేషాలంకరణలో ఉన్న స్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు భవితకు పదో తరగతి పునాది

**రెంటచింతల, మార్చి 14 ప్రభాతవార్త:** ఏఎస్‌డబ్ల్యూఓ గురజాల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో పదో తరగతి అభ్యసిస్తున్న 110 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతిగృహంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పరీక్ష ప్యాడ్లు, రిస్ట్ వాచ్‌లు పంపిణీ చేశారు. ఏఎస్‌డబ్ల్యూఓ టి.వి.సుజాత కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పరీక్ష ప్యాడ్లను స్థానిక స్టేట్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు నాయక్, పెద్ది ప్రభావతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మారుతి నాగార్జున, సత్యవతి దంపతుల సహకారంతో రిస్ట్ వాచ్‌లు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి బంగారు భవితకు పునాది వంటిదైన పదో తరగతి పరీక్షలు బాగా రాసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డెన్లు జె.అరుణ కుమారి, నూరుల్లా బేగ్, గోపాల్‌నాయక్, మాధవిలత, శిరోమణి, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వాడకం నిషేధానికి నాయకులు సహకరించాలి

-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, మార్చి 14,ప్రభాతవార్త:** ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనకు అన్ని పార్టీల నాయకులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని



మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. ఈ నెల 15వ తేదీ నుంచి సింగ్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేందుకు ఇప్పటికే వ్యాపారస్తులకు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు సూచించడం జరిగిందన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక్కో నినాదంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ నెల మూడో శనివారం సింగిల్‌యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కూటమి నాయకులు ప్రజల్లో చైతన్యం తెచ్చి, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెల 15 తేదీన ఉదయం 7.30గంటలకు ప్లాస్టిక్ వాడకం నిషేధానికి సంబంధించిన అవగాహనా ర్యాలి మునిసిపల్ కార్యాలయం నుంచి బయలు దేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరే ంద్రకుమార్ పాల్గొంటారన్నారు. పట్టణ ప్రజలు, పౌరులు, ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, కూటమి నాయకులు ఆకుల సాంబశివరావు, యరసాని వెంకట్రావు, పిన్నమనేని కోటేశ్వరరావు, జాగర్లమూడి సుధీర్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, గోవాడ వెంకటకృష్ణారావు, గురుబాలు తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే వర్క్‌షాప్‌ను విజవయంతం చేయండి

-జిల్లా ప్రధానకార్యదర్శి రాబోతీశ్వరరావు

**పొన్నూరు, మార్చి 14,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16,17తేదీలలో గుంటూరులోని మల్లయ్య లింగం భవన్, సిపిఐ కార్యాలయంలో జరిగే రాష్ట్ర వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాబోతీశ్వం రావు కోరారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో శుక్రవారం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా రాబోతీశ్వరరావు మాట్లాడుతూ వలసకూలీల నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని పక్కాగా అమలు చేయడంలో అధికారులు, నాయకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికులు నూటికి 70శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పనులు లేక గ్రామాలకు గ్రామాలు వలస వేరే జిల్లాలకు, రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు. పలు అంశాలపై రెండు రోజుల వర్క్‌షాప్‌లో చర్చించి ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆబోతు ఈశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్, రఫీ, జానీ, కోటేశ్వరరావు, నాగుల్‌మీరా, కరీముల్లా, వెంకటేశ్వరరావు, మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను ఏకం చేసిన ఘనత కార్ల్‌మార్క్స్‌దే

-ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు

**పొన్నూరు, మార్చి 14,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని నినందించి అందరినీ ఏకతాటిపైకి తెచ్చిన ఘనత కార్ల్‌మార్క్స్‌దేనని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరేటి మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఆయన ఆలోచనలు ఉండేవన్నారు. పెట్టుబడీదారి వర్గం ప్రజలను ఏ విధంగా దోచుకొంటున్నారో అర్ధం చేసుకొని శ్రామికులను దోపిడి నుండి విముక్తి కావాలని కోరుకునే ఆలోచనలతో ఆయన మనసు ఉండేదని చెప్పారు. కార్ల్‌మార్క్స్ చూపిన మార్గంలోనే నేడు అనేక దేశాల్లో, రాష్ట్రాల్లో ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. తొలుత కార్ల్‌మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రాజబాబు, భరత్, తిరుపతయ్య, రాజు, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.



# వర్సిటీలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

**గుంటూరు,మార్చి 14,ప్రభాతవార్త :** జనసేన ఆవిర్భావ దినోత్సం జనసేన ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ముఖద్వారం దగ్గర జరిగింది.కార్యక్రమంలో భారీ కేక్ కట్‌చేసి సెలబ్రేట్‌చేశారు.కార్యక్రమంలో జనసేన ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు తోట వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి పొత్తూరి నాగరాజు, విశ్వవిద్యాలయ వికాస అధ్యక్షులు ఎన్.ప్రసాదు,ప్రధాన కార్యదర్శి జవాజి శ్రీనివాసరావుతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులు,వై.రాధాకృష్ణ,టిడిపి బిజెపి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



# 16న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,మార్చి 14,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం కిడ్నీ సంబంధిత వా ్యధులపై సమగ్ర అవగాహన కలగచేసేందుకు మార్చి 16 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో ఆరోగ్యసభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యసభకు సీనియర్ యూరాలజిస్ట్ డాక్టర్ పెంట్యాల శ్రీకాంత్ ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# వైద్యరంగం అభివృద్ధికి సాంకేతికత దోహదం

-ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్‌తో అపార ఉపాధి

**గుంటూరు,మార్చి 14,ప్రభాతవార్త :** నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ 6వ ఎడిషన్ అనే అంశంపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ రెండు రోజుల కార్యశాలను గురువారం ప్రారంభించింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు పాల్గొని ఆస్పత్రుల్లో క్లినికల్ ప్రోటోకాల్ సరిగా అమలు చేయడానికి ఎన్ఏబిహెచ్-6 ఏడిషన్ అవసరమైన మార్గదర్శకాలను అందిస్తుందన్నారు.కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి మాట్లాడుతూ విద్యార్థులకు క్వాలీటీ రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించబడతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆస్పత్రుల్లో నాణ్యమైన మెరుగైన వైద్య సేవల కల్పనకు ఎన్ఏబిహెచ్-6 ఎడిషన్ అందించడమే కాకుండా ఆస్పత్రుల్లో నాణ్యత ప్రమాణాలను గుర్తించి ర్యాంకింగ్ అందిస్తుందని తెలియజేశారు.కార్యక్రమానికి మైల్ స్టోన్ కార్పొరేట్ సర్వీసెస్ అధినేత డాక్టర్ జి.రామాంజనేయులు కీలకోపాన్యాసం చేస్తూ ఎన్ఏబిహెచ్-5 ఎడిషన్, ఎన్ఏబిహెచ్-6 ఎడిషన్ మధ్య వ్యత్యాసాలను తెలియజేశారు.కార్యక్రమానికి యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సురేష్‌కుమార్,హిందూ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్వీరమణ,ఎన్నారై మెడికల్ కాలేజ్ కమ్యూనిటి మెడిసిన్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆచార్య ఎన్.శ్యాంసన్ సంజీవరావు వంటి ప్రముఖులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఆంధ్రప్రదేశ్ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.ప్రవీణ్‌కుమార్, ఎయిమర్స్ సంస్థ ప్రెసిడెంట్ ధర్మరాజు సాయి సతీష్ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సూచనలు సహకారాన్ని అందించారు.కార్యక్రమానికి విభాగాధ్యక్షులు డాక్టర్ పి.శ్రీనివాస్,డాక్టర్ జి.డేవిడ్‌రాజు, డాక్టర్‌సాదిక్,డాక్టర్ బి.శ్రీధర్‌రెడ్డి,డాక్టర్ సిహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.కార్యశాలకు వివిధ ప్రాంతాల ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోజువారీ వేతనంపై కార్మికులు అవసరం : కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కార్పొరేషన్,మార్చి14,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు చేయడానికి రోజువారీ వేతనంపై కార్మికులు అవసరమని, ఆసక్తి కల్గిన వారు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్ లో నేరుగా లేదా 08632345103 కి కాల్ చేసి తమ వివరాలు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దుకోవడానికి ప్రస్తుతం ఉన్న కార్మికులకు అదనంగా కార్మికులు అవసరమన్నారు. కనుక రోజువారీ వేతనంపై కేటాయించిన ప్రాంతాల్లో కేటాయించిన పారిశుధ్య పనులు చేయడానికి ఆసక్తి ఉన్నవారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే వార్డ్ ల వారీగా చెత్త తరలించడానికి 15 రోజులకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్ లు అవసరమని ఆసక్తి కల్గిన ట్రాక్టర్ యజమానులు నగరపాలక సంస్థ కాల్ సెంటర్ లో నేరుగా, లేదా పైన తెలిపిన నంబర్ కి కాల్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఇప్పటికే డివిజన్లలో మైక్రో ప్యాకెట్స్ వారీగా కార్మికులను క్రమబద్దీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, ఉత్తర్వుల మేరకు కేటాయించిన వార్డ్ ల్లోనే కార్మికులు విధులు నిర్వహించాలన్నారు. అనధికార సూపర్వైజర్ల పేరుతో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు కూడా వారికి కేటాయించిన వార్డ్ ల్లో పారిశుధ్య పనులకు హాజరు కావాలని స్పష్టం చేశారు. 24 గంటల్లో కేటాయించిన వార్డ్ ల్లో విధులకు హాజరుకాని ఎడల వారి స్థానంలో బదిలీ కార్మికులను ఆప్కాస్ లో రెగ్యులర్ గా నమోదు చేయడానికి సిఫార్స్ చేస్తామని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు తమ వార్డ్ ల్లో కేటాయించిన కార్మికులను మాత్రమే విధులు కేటాయించాలని, అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

## అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**సత్తెనపల్లి, మార్చి 14 ప్రభాతవార్త :** అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా 21వ సారి దాతల సహకారంతో 120 మందికి రెండు కోడిగుడ్లుతో కూడిన భోజనం అందించడం అభినందనీయమని న్యాయవాది బొక్కా సంగీతరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో జనసేనపార్టీ నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పట్టణానికి చెందిన గాత్రం కోటేశ్వరరావు – కుమిదిని ఆర్థిక సహాయంతో నిరుపేద రోగులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అప్పికట్ల ప్రవీణ్, డాక్టర్ సుజాత, డాక్టర్ అనూష, డాక్టర్ జీవనజ్యోతి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, పెద్దలు పులిపాటి శ్రీరామమూర్తి, కట్టమూరి అప్పారావు, దివ్వెల శ్రీనివాసరావు, బొక్కా సంగీతరావు, గంజి వీరాస్వామి, సూరే రామకోటేశ్వరరావు, కుంచనపల్లి శ్రీనివాసరావు, పరిమి విశ్వేశ్వరరావు, కట్టా శంకరరావు, కాగితాల గోపాలకృష్ణ, అప్పాపురపు సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో హోళీ వేడుకలు



**కొల్లివర,మార్చి 14 ప్రభాతవార్త:** యువతీ.. యువకులు రంగులతో సందడే..సందడి చిన్నారులు ..మహిళలు...వృద్ధులు సైతం మండల గ్రామాల్లో హోళీ పండుగ వేడుకలను కేరింతలు కొడుతూ ఉత్సాహంగా జరుపుకున్నారు.యువతీ..యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.కొల్లివరలో.. మార్వాడీ.. రాజస్థాన్ చెందిన యువతీ యువకులు డప్పు విన్యాసాలతో రంగులు చిమ్ముకుని చిందులు వేస్తూ గ్రామ పురవీధుల్లో ఆనందంగా పండుగ జరుపుకున్నారు.సుగాళీ కాలనీలో హోళీ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.వారసులు పుట్టిన ప్రతి ఒక్కరి కుటుంబం తెల్లవారు జామున హోళీ మంటలను వేసి పండుగ జరుపుకున్నారు.

## నేటి నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఒంటి పూట తరగతులు



నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో శనివారం నుండి అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఒంటి పూట తరగతులుఅమలు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖధికారిణి ఎల్ చందకళ శుక్రవారం తెలిపారు. ఉదయం 7.45 గంటల నుండి మధ్యాహ్నం 12.30వరకుతరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు పాఠశాలలో మధ్యాహ్నం1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు తరగతులను ఉపాధ్యాయులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు యధవిధిగా మధ్యాహ్నభోజనం అమలు జరుగుతుందన్నారు. అదే విధంగా వేసవి ఎండలు దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో మంచినీరు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. దాతల సహాయంతో మజ్జిగ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎటువంటి ఆరోగ్యసమస్యలు ఉన్న అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పాఠశాలలో ఉంచాలన్నారు. ఏఎన్ఎంలకు సమాచారం అందించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు తప్పనిసరిగా అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయాలని జిల్లా విద్యాశాఖధికారిణి ఎల్ చంద్రకళ తెలిపారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్నవారికి తెదేపా నాయకుల పరామర్శ



**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, పూనాటి శ్రీనివాసరావులు పరామర్శించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని పమిడిపాడు గ్రామానికి చెందిన నాయకులు పారా వెంకటేశ్వరరావు పాము కాటుకు గురయ్యారు. ఆయన ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఉండటంతో సమాచారం తెలుసుకొని నాయకులు వైద్యశాలకు వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పట్టణ ఆర్యవైశ్య నాయకులు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందారు. వారిని టిడిపి నాయకులు పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచనల మేరకు వైద్యులు వైద్యసేవలను అందించాలని తెలిపారు. అదే విధంగా ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.

## పల్నాడు వైకాపా జిల్లా వైద్య విభాగం అధ్యక్షునిగా డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులుగా డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర కార్యాలయం నుండి ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయనకు నియామక ఉత్తర్వులను పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అందజేశారు. అదే విధంగా వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన నాటి నుండి డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైకాపా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అదే విధంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగాను వారు సేవలందించారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో వైద్య విభాగం బలోపేతం చేయడంతో పాటు పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. తనకు జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కబడ్డీ విభాగంలో ఏఎంరెడ్డి జట్టు ప్రథమస్థానం



**నరసరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు కబడ్డీ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించారు. శుక్రవారం జట్టు సభ్యులను కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అట్లూరి శాంతి – శ్రీనివాసరెడ్డి అభినందించారు. వారు మాట్లాడుతూ విజయవాడ సిద్ధార్థ ఫార్మా సూటికల్ సైన్సెస్ వారు ప్రతిష్ఠాత్మకంగా – 2025 క్రీడా విభాగం పోటీలు నిర్వహించారన్నారు. ఆ పోటీలలో ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టు కబడ్డీ విభాగంలో ఉత్తమ ప్రదర్శన చూపి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుందన్నారు. క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చిన పి.డి. సందీప్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యతో పాటు క్రీడా రంగంలోనూ తమ ఫార్మసీ విద్యార్థులు అనేక బహుమతులను సాధిస్తున్నారని సెక్రటరీ అట్లూరి శాంతితో పాటు ఛైర్మన్ అట్లూరి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భార్గవ భూషణ్‌రావు, డీన్ ఎం.ఎల్.సురేఖ, పి.డి.సందీప్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



**పొన్నూరు, మార్చి 14,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామానికి చెందిన భావన వేణు(49)మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నారాకోడూరు వెళ్ళి వేణు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసు కొన్నారు. అదేవిధంగా గొడవర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఆరుమల్ల ముక్కోటి, మంచాల గ్రామానికి చెందిన చిమటా సీతారామయ్య ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## బాధితులకు అండగా సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల,మార్చి14,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం బాధితులకు ఎల్లపుడు అండగా ఉంటుందని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శుక్రవార్లం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల పట్టణం లోని అర్హులైన 6గురు లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణం దగ్గుమల్లివారి పాలెంకి చెందిన దాసరి మురళి రూ.1,01,707లు, బాపట్ల పట్టణం రైలు పేటకి చెందిన షేక్ మస్తాన్ వలి రూ. 74,398లు, బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టివారి పాలెం కి చెందిన ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ రూ. 56,365లు బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెంకి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు రూ.45,000లు బాపట్ల పట్టణానికి చెందిన అన్నవరం మాధవరావు రూ.42,000లు బాపట్ల పట్టణానికి చెందిన జి హరి ప్రకాష్ రూ.18,000లు మొత్తం కలిపి రూ.3,37,470ల చెక్కులను బాధితులకు ఆయన అందజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రేయ మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దగ్గుమల్లి రామానుజయ్యకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**నాదెండ్ల, మార్చి14, ప్రభాతవార్త:** మండలంలోని తూబాడు గ్రామానికి చెందిన దగ్గుమల్లి రామానుజయ్య ఇటీవల మరణించటంతో శుక్రవారం మాజీమంత్రివర్యులు స్థానికశాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు రామానుజయ్య నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిడిసిసిబి మాజీఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులుషేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, కందుల రమణ, దగ్గుమల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వేడుక ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,మార్చి14,ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట సెంటర్ కందిమళ్ళ హస్పటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన వేడుక ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శుక్రవారం మాజీమంత్రివర్యులు స్థానికశాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులనుఆయన అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ కందిమళ్ళ వాసుదేవఅంకమ్మచౌదరి, షేక్ కరిముల్లా, చేవూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులు ప్రశాంత మనస్సుతో పరీక్షలు రాయాలి



**గుంటూరు విద్య,మార్చి 14,ప్రభాతవార్త :** ఈనెల 17వ తేది నుండి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్న నేపద్యంలో స్థానిక సంగడిగుంటలోని జైన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎండి మున్ను టెన్త్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందించారు.ఈ సంద ర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు రాత్రిపూట 10గంటల దాక చదవండి,తెల్లవారు జామున 4.30గంటలకు నిద్రలేవండి.మనస్సులో ఆందోళన లేక ప్రశాంతంగా ఉండండి.ఎటి్ట పరిస్థితుల్లోను రాత్రిపూట నిద్రాభంగం కానివ్వకండి.ఉదయం 4.30నుంచి 6.30గంటల వరకూ చదవండి, మద్యలో కాస్త ఎక్సర్‌సైజ్ చేయండి,ఒకఅరగంట విశ్రాంతి తీసుకోండి,అరగంట కాలకృత్యాలకు, స్నానానికి కేటాయించండి.తర్వాత పుస్తకం మెయిన్ పాయింట్స్ తిరగేయ్యండి,పౌష్టికాహారం లైట్ గా తీసుకొండి.ఉదయం 8.30కల్లా దూరం వారు, 8.45కల్లా దగ్గరవారు పరీక్షకు బయలు దేరండి,8.30నుండి 9.30వరకు గంటసేపు ఎవరితో మాట్లాడకండి,పుస్తకం చదవకండి, 8.50కల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోండి,తోటి విద్యార్థులతో మాట్లాడకండి .ప్రశాంతంగా పరీక్షహాల్లోకి చిరునవ్వుతో వెళ్ళండి, పరీక్షాగదిలో ఇన్విజిలేటర్ చెప్పే సూచనలు గమనించండి. జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి,ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి,బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా రాయండి, తప్పులు,కొట్టివేతలు లేకుండా రాయండి. రాసేటప్పుడు ప్రశ్నానెంబర్, సెక్షన్ రాయండి, జవాబు అవ్వగానే గీత కొట్టండి,మరొక ప్రశ్నకు ఉపక్రమించండి. ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా రాయండి,చివరకు తెలియని ప్రశ్నలు, ఛాయిస్ ట్రై చేయండి.గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలండి స్ట్రేస మొత్తం వెళ్ళి పోతుంది, మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి చివరి 15 నిమిషాలు రాసిన పేపర్‌ను ఒకసారి పరిశీలిం చండి, తప్పులు ప్రశ్న నెంబర్లు సరిచూడండి,బిట్ పేపర్ ఇవ్వగానే దారంతో కట్టండి,బొమ్మలు మ్యాపు గ్రాఫ్ మీద పెన్ను వాడకండి,వార్నింగ్ బెల్ కొట్టినా లేవకండి,.అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి,పొర బాటున ఏదైనా తప్పు రాస్తే దాన్ని పట్టుకొని వెళ్ళాడకండి నీ స్నేహితులతో అసలు మాట్లాడ కండి.నేరుగా ఇంటికి వెళ్ళి లంచ్ చేసి ఒక గంట నిద్రించండి.తర్వాత రెండు గంటల వ్యవధిలో మధ్యమధ్యలో 15నిమిషాలు గ్యాప్ ఇస్తూ చదవండి,బుద్ధిమంతులుగా ఉండండి, పరీక్షల సమయంలో కాపీ అనే ఆలోచన మనస్సులోనికి రానీయకండి చక్కని జయాన్ని అందుకొని అమ్మ,నాన్నల, మీ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చండి. ఇకజయం మీదే అంటూ జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎండి మున్ను 10వ తరగతి విద్యార్థులకు బెస్ట్ఆఫ్ లక్ చెప్పారు.

## విద్యుత్తు పొదుపు వినియోగం కంటె గొప్పది

-కెఎల్‌యు విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ ప్రసాద్



**తాడేపల్లి,మార్చి 14,ప్రభాతవార్త :** ఒక యూనిట్ విద్యుత్‌పొదుపు,ఒక యూనిట్ విద్యుత్ ఉత్పత్తి కంటె గొప్పదని,రోజువారి జీవితంలో అత్యవసరమైన విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించు కోవడం వలన బిల్లు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడు తుందని కెఎల్‌యు విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం తాడేపల్లి మండలం లోని చిర్రావూరు గ్రామంలో కెఎల్‌యు ఎన్‌ఎస్‌ఎస్ విభాగం సీఎస్‌ఈ హానర్స్ ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపు,నిర్వహణ అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు .గృహోపకరణాల వినియోగం,అవసరంలేని చోట ఫా న్లు,లైటు ..టివిలు ఏసి కూలర్లు ఆఫ్‌చేసి సూర్యకాంతి వినియోగించడం ద్వారా విద్యుత్ ఆదా చేయవచ్చని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు.వాలంటీర్లను యూనివర్సిటీ విసి డాక్టర్ పార్ధసారధి వర్మ,డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్ వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,సీఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ అథితన్ తదితరులు అభినందించారు.

## ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ



**సత్తెనపల్లి, మార్చి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని జనసేన పార్టీ 11 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పూర్తి చేసుకొని నేడు 12వ ఆవిర్భావ దినోత్సవంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. అలగే వడ్డవల్లి పోలేరమ్మ సెంటర్‌లో జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిఠాపురం దగ్గర చిత్రాడ గ్రామంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని ధూళిపాళ్ళ కేంద్రంగా పట్టణంలోని పలు చోట్ల జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాల ఆవిష్కరణ జరిగింది. జనసేన పార్టీ స్థాపించి 11 సంవత్సరాలు ఆవిర్భావ దినోత్సవం పూర్తి చేసుకొని 12వ ఆవిర్భావ దినోత్సవంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎన్నో ఒడిదుడుకులు, ఆటుపోట్లు ఎదుర్కొని పవన్‌కళ్యాణ్ 12 సంవత్సరాలు కష్టాలను ఎదుర్కొని నిలబడి పార్టీని అధికారంలోకి తేవడం జరిగిందన్నారు. కూటమిని ఏర్పాటు చేసి అధికారంలోకి రావడానికి పవన్‌కళ్యాణ్ ఎంతో శ్రమించారని బొర్రా వెంకట అప్పారావు అన్నారు. సభకు సత్తెనపల్లి నుంచి భారీగా వాహనాలు తరలివెళ్ళాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్‌కుమార్, తాపీ మేస్త్రీ యూనియన్ ప్రెసిడెంట్ బొల్లి మహేష్, బత్తుల ఆంజనేయులు, పాపిశెట్టి వెంకటరావు, దాసరి తిరుపతిరావు, తాపీ మేస్త్రీ యూనియన్ సెక్రటరీ పాపిశెట్టి నారాయణ, ఆలపాటి రమేష్, పాపిశెట్టి రాంప్రసాద్, ఆలపాటి సందీప్, పసుపులేటి నాగరాజు, రామిశెట్టి సందీప్, పసుపులేటి మల్లి, కోట మాణిక్యం, అనీల్, పవన్, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ చేసిన సెల్‌ఫోన్‌లు అందజేత



**చిలకలూరిపేట, మార్చి14,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలో రికవరీ చేసిన 25 సెల్‌ఫోన్‌లను శుక్రవారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో అర్బన్ సి.ఐ.పి.రమేష్ అందజేశారు. ఈసందర్భంగా సి.ఐ రమేష్ మాట్లాడుతూ పల్నాడు యస్.పి కంచి శ్రీనివాసరావు ఆదేశాలమేరకు రికవరీ చేసిన సెల్‌ఫోన్‌లను బాదితులకు అందజేసినట్టు తెలిపారు.

## గ్రంధి సాంబశివరావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మార్చి14,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గ్రంధి ఆంజనేయులు సోదరుడు గ్రంధి సాంబశివరావు గురువారం మరణించటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ శుక్రవారం సాంబశివరావు నివాసానికి వెళ్ళి సాంబశివరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో గేరా లింకన్, బైరా వెంకటకోటి, సాతులూరి కోటి, దార్ల ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ గురుకుల విద్యాలయాల ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

**విజయపురిసౌత్, మార్చి 14 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏపీఆర్ఈఐఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఏపీఆర్ఎస్‌సీఏటీ, అలాగే గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలోకి, గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలోకి ప్రవేశ పరీక్షల నోటిఫికేషన్ విడుదలైనట్లు విజయపురిసౌత్ ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపల్ సరోజిని తెలిపారు. పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ చేతుల మీదుగా ఏపీఆర్‌జేసీ, డీసీ సెట్ పత్రికా ప్రకటనను నరసరావుపేటలో విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరుగుతాయని, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## డాక్టరేట్ సాధించిన బుచ్చిబాపన్నపాలెం గ్రామ నివాసి శ్రీనివాసరావు



**రొంపిచర్ల, మార్చి 14 ప్రభాతవార్త :** మండలంలోని బుచ్చిబాపన్నపాలెం గ్రామానికి చెందిన దర్శి శ్రీనివాసరావు డాక్టరేట్ సాధించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన వారు ఆచార్య నాగార్జున యూనివర్సిటి నుండి ఎకనామిక్స్ విభాగంలో పరిశోధన గ్రంథం సమర్పించటం ద్వారాఈ ఘనత అందుకున్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ దీన్ ధయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం–గుంటూరు జిల్లా పరిధిలోని గ్రామీణ నిరుద్యోగ యువత పై దాని ప్రభావం అనే అంశంపై పరిశోధన చేయటం జరిగిందన్నారు. డాక్టర్ ఎన్ సంజీవరావు పర్యవేక్షణలోపరిశోధన పత్రం సమర్పించమన్నారు. అర్థశాస్త్ర విభాగ అధిపతి కె మధుబాబు చేతుల మీదుగా డాక్టరేట్ సాధించటం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు.

## మునిసిపల్ ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందించాలి

-ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్‌కు విన్నవించిన ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్



**గుంటూరు విద్య,మార్చి 14,ప్రభాతవార్త :** మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీస్‌రూల్స్ డ్రాఫ్ట్ రూల్స్ చట్టం వేసి,మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీల చట్టం రూపొందించాలని అభ్యర్థిసూ ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ను కలసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మున్సిపల్ టీచర్స్,కార్పొరేషన్ టీచర్స్,గ్రేటర్ టీచర్స్‌గా విభజించి వేర్వేరు సర్వీసు రూల్స్ అమలు చేయడం 1975ప్రెసిడెన్షియల్ ఆర్డర్ యొక్క స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. 1975ప్రెసిడెన్షియల్ ఆర్డర్,సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం మల్టిపుల్ కమీటీలు ఉపసంహరణ చేసి 2000సంవత్సరం నుంచి డిఎస్సీ ద్వారా మున్సిపల్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ జరుగుతున్నాయి.కానీ గత 25సంవత్సరాలుగా మల్టిపుల్ సర్వీసు రూల్స్‌మాత్రం ఉపసంహరణ జరగడంలేదు.ఒక ఉద్యోగ సర్వీసు రూల్స్‌కు సంబంధించి రిక్రూట్‌మెంట్, ట్రాన్స్‌ఫర్, ప్రమోషన్స్‌లకు ఒకే సర్వీసు రూల్స్ విడుదల చేయాల్సి ఉంటుంది.కానీ మున్సిపల్ టీచర్స్ విషయంలో రిక్రూట్‌మెంట్ కోసం జిల్లా యూనిట్,పదోన్నతులు బదిలీల కోసం మున్సిపాలిటీల్లో పనిచేసే వారికి జిల్లా యూనిట్‌గాను,కార్పొరేషన్ మరియు గ్రేటర్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న టీచర్స్ కోసం యుఎల్‌బి యూనిట్‌గాను ఉండడం జరిగింది.ఈ విధమైన అనుచిత సర్వీసు రూల్స్‌ను ఉపసంహరించి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ నందలి టీచర్స్ అందరి కోసం జిల్లా యూనిట్‌గా ఒక సర్వీసు రూల్స్ అనగా మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల చేయాలని ప్రభుత్వ కార్యదర్శిని కోరారు. ప్రజాప్రభుత్వం ఉపాధ్యాయుల పారదర్శక బదిలీల కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బదిలీల చట్టంలో మున్సిపల్ టీచర్స్ బదిలీలకు సంబంధించి మల్టిపుల్ సర్వీసు రూల్స్ ప్రకారం బదిలీల చట్టం రూపొందించ నుండడం సహేతుకం కాదు.ఈ విషయమై రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ టీచర్స్ బదిలీల చట్టం డ్రాఫ్ట్ బిల్లుపై అభ్యంతరాలు తెలియజేయడమైంది.కనుక మున్సిపల్ టీచర్స్ అభ్యంతరాలు పరిగణనలోనికి తీసుకొని బదిలీల చట్టం రూపొందించాలని కోరారు.జీవో 84/2022పై గౌరవ హైకోర్టు ఆంధ్రప్రదేశ్ నందు దాఖలైన రిట్ పిటిషన్ పై ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది.కనుక జీవో 84ను అమలు చేయాలని కోరడమైంది.లేని పక్షంలో ఇంప్లీడ్ పిటిషన్ ఉపసంహరించి,జీవో 84రద్దు కొరకు పోరాటం చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.మున్సిపల్ టీచర్స్ బదిలీల చట్టం ఏర్పాటులో 1975ప్రెసిడెన్షియల్ ఆర్డర్ స్ఫూర్తికి విరుద్ధంగాను,జీవో నెంబర్ 84/2024స్ఫూర్తికి విరుద్ధంగాను,మున్సిపల్ టీచర్స్ అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకోని పక్షంలో అటువంటి అసంబద్ధమైన మున్సిపల్ టీచర్స బదిలీల చట్టంపై తగు న్యాయపోరాటం చేయుటకు అనుమతి కోరుతూ ప్రాతినిధ్యం చేయడం జరిగిందని సోమరౌతు శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రజల దృష్టిలో దోషిగా నిలబడుతున్న ఎన్నికల కమీషన్

**గుంటూరు కల్చరల్,మార్చి 14,ప్రభాతవార్త :** తటస్థతకు తిలోధకాలొదిలి అవకతవకలకు అసలైన చిరునామాగా మారిన ఎన్నికల సంఘంపై పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లినా తగు సమాధానం చెప్పకుండా దాటవేస్తున్న తీరు సిగ్గుపడాల్సిన విషయమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చలో పాల్గొనవక్తలు విమర్శించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో పారదార్శకత లేక ప్రజానీకం దృష్టిలో దోషిగా నిలబడుతున్న ఎన్నికల కమీషన్ అంశంపై పాల్గొన్న వారు చర్చించారు.చర్చలో విశ్లేషకులు ముప్పాళ్ళ ప్రసాదరావు,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఆర్ రామచంద్రరావు మాట్లాడుతూ తప్పుని ఒప్పుకునే నిజాయితీ ప్రదర్శించక పోతే ప్రజానీకం దృష్టిలో దోషిగా నిలబడక తప్పదన్నారు.చర్చలో న్యాయవాది అవధానుల హరి,సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

